# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి




కలెక్టర్ పమేలా సత్పతి

వివరాలు మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 19 డిసెంబరు , 2024 | పేజీలు :06

### నిర్దేశిత సమయంలో

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలి

* జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
* డిసెంబర్ 31 లోగా సర్వే పనులు పూర్తి చేయాలి
* ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో నిర్దేశిత సమయంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సంబంధిత అధికారుల పంచాయితీ కార్యదర్శులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సిరిసిల్ల జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం మనకు 1లక్షా 7వేల 398 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటివరకు వీటిలో 15వేల 510 దరఖాస్తుదారుల ప్రస్తుత నివాసం ఇందిరమ్మ యాప్‌లో క్యాప్చర్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి రోజు పంచాయతీ కార్యదర్శి 25 ఇండ్లు మేరకు ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి చేయాలని గ్రామాల్లో అవసరమైతే అదనపు లాగిన్లూ తీసుకుని సర్వే వేగవంతం కావాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనంతరం జిల్లాలోని మండలాల్లో వివిధ గ్రామాల్లో జరుగుతున్న సర్వే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సెల్ టవర్ నెట్‌వర్క్ ప్రాబ్లెమ్ ఎదురైతే ఆఫ్ లైన్ ద్వారా కూడా నమోదు చేయవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతంగా పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జీ జిల్లా పంచాయతీ అధికారి శేషాద్రి, ఎంపిడివోలు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆలయ పునర్నిర్మాణానికి

# ఎమ్మెల్యే శంకుస్థాపన



**ప్రజాపక్షం/శంకరపట్నం:**శంకరపట్నం మండలం కేశవపట్నం వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపలి సత్యనారాయణ భూమి పూజ చేశారు. సిజిఎఫ్ నిధుల కింద ప్రభుత్వం వేణుగోపాల స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు ఆలయ నిర్మాణం కోసం పూజా కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. శిథిలావస్థకు చేరుకున్న ఆలయ నిర్మాణం కోసం దాతల సహాయంతో పాటు ప్రభుత్వం రూ.50 లక్షల నిధులను మంజూరు చేసిందని తెలిపారు. త్వరితగతిన ఆలయ పునర్నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం అయ్యప్ప మాల దీక్ష పరులకు పండ్లు, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ గాజుల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, డైరెక్టర్ తనుకు ప్రభాకర్, మాజీ ఎంపిటిసి గుర్రం రామస్వామి, మాజీ సర్పంచ్ గొడిశాల రాజ కొమురయ్య, మాజీ సర్పంచ్ మోత్కూర్ సమ్మయ్య, కమిటీ సభ్యులు, గ్రామస్తులున్నారు.

### నగరపాలక విధులను

# పకడ్బందీగా నిర్వహించాలి

* పనితీరును సమీక్షించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం నగరపాలక విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, మార్చి నాటికి ఆస్తిపన్ను వసూలు 95 శాతం పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం రామగుండం నగరపాలక కార్యాలయంలో కార్పొరేషన్ పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఫిబ్రవరి నాటికి రామగుండం నగరంలో వీధి దీపాలకు సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయాలన్నారు. తాగునీటి సరఫరా పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్షర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిధులతో చేపట్టిన పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, ఆస్తిపన్ను వసూలు, టౌన్ ప్లానింగ్ తదితర అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద నియంత్రణ పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే వర్షకాలం నాటికి పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. నగరంలోని విద్యుత్తు స్తంభాలకు సోలార్ ప్యానల్ ద్వారా విద్యుత్తు సరఫరా చేసే పనులను పూర్తి చేయాలన్నారు. పదేళ్ల వరకు కరెంట్ బిల్లు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రూ.1.25 కోటితో చేపట్టిన తాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలన్నారు. కొత్తగా కొనుగోలు చేసిన ఆటోలు, ట్రాక్టర్లను సోమవారం నుంచి వినియోగించాలన్నారు. రహదారులపై ఎక్కడ కూడ చెత్త లేకుండా చేయాలన్నారు. అక్రమ నిర్మాణాలు లేకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎక్కడైన అక్రమ నిర్మాణాలు జరిగితే వాటిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ రామన్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో వ్యక్తి రిమాండ్



**ప్రజాపక్షం/ముత్తారం :**పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన రేపాల గట్టయ్యను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు మంథని సిఐ రాజు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారంపెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన రేపాల గట్టయ్య అనే వ్యక్తి నిషేధిత గంజాయిని సాగు చేస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు ఉన్నత స్థాయి అధికారులకు సమాచారం తెలిపి స్థానిక ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది, ముత్తారం మండల వ్యవసాయ అధికారి అనూష, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, రాజేందర్ తోపాటు ఫారెస్ట్ అధికారితో కలిసి గట్టయ్య ఇంటి ఆవరణలో పరిశీలించగా 12 గంజాయి మొక్కలను మంగళవారం పట్టుకున్న సంగతి తెలిసిందే. పట్టుబడిన 12 గంజాయి మొక్కల విలువ 1,20,000 వేల రూపాయలు ఉంటుందని తదుపరి చర్య నిమిత్తం రేపాల గట్టయ్యను 12 గంజాయి మొక్కలను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి కేసు నమోదు చేసుకొని కేసును మంథని సిఐ రాజు కేసును దర్యాప్తు ప్రారంభించి నేరస్తుని అరెస్టు చేసి బుధవారం మంథని కోర్టులో హాజరు పరచడం జరిగిందని తెలిపారు. ఎవరైనా మంథని, ముత్తారం,రామగిరి మండలాలలో నిషేధిత గంజాయిని అమ్మిన, కొన్న, ఉపయోగించిన, పండించిన,తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ రాజు, ఎస్ఐ నరేష్ హెచ్చరించారు.

# మాలలను బిసి సామాజిక వర్గంలో చేర్చాలి

## టిపిసిసి ఎస్‌సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి సంపత్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:మాల కులస్తులను బిసిలలో చేర్చాలని కోరుతూ టిపిసిసి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్‌లో ఎస్‌సి ఏకసభ్య కమిషన్ డా.జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతి పత్రం సమర్పించారు. కరీంనగర్ కలెక్టరేట్‌లో బుధవారం షెడ్యూల్ కులాల్లో ఉప వర్గీకరణపై వివరణాత్మక అధ్యయనం కోసం ఎస్‌సి ఏకసభ్య కమిషన్ డా.జస్టిస్ షమీమ్ అక్తర్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై వివిధ ఎస్‌సి కుల సంఘాలు ఇచ్చిన ధరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా టిపిసిసి ఎస్‌సి డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ



రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ మాట్లాడుతూ తెలంగాణలో 59 షెడ్యూల్ కులాలను వారి సంఖ్యను బట్టి రిజర్వేషన్ ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పునివ్వడం జరిగిందన్నారు. కాగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందిన కులాలను షెడ్యూల్ కులం నుంచి తొలగించాలని రాజ్యాంగంలో స్పష్టంగా రాశారని పేర్కొన్నారు. కావున తెలంగాణలో మాల కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా, ఉద్యోగపరంగా అభివృద్ధి చెందారని, వారిని ఎస్‌సి కులం నుంచి తొలగించి బిసి కులంలో చేర్చాలని కోరారు. మాల కులస్తుల సంఖ్య తెలంగాణలో తక్కువ ఉన్నప్పటికీ అన్ని రంగాల్లోనూ మాదిగలను అణచివేస్తూ హక్కులను అనేక కుట్రలతో దోపిడీ చేస్తున్నారన్నారు. గత ఎన్నో ఏళ్లుగా ప్రతి కమిషన్‌కు అడ్డుపడుతూ చివరికి సుప్రీం కోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు. ఎస్‌సి కులంలో 59 కులాలకు సంబంధించిన ప్రతి చిన్న కులానికి న్యాయం జరగాలని, ఎవరి వాటా వారికి దక్కాలని, అందుకే ఏబిసిడి వర్గీకరణ జరగాలని కోరారు. ఆయన వెంట కదిరె రమేష్, అనిల్, జెడి సదానందం తదితరులున్నారు.

# అంతర్ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాపక్షం/మల్లాపూర్:కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం లో జరిగే దక్షిణాది రాష్ట్రాల అంతర్ రాష్ట్ర విశ్వవిద్యాలయాల వాలీబాల్ పోటీలకు వివిరావుపేట గ్రామానికి చెందిన రాగేల్లి రాకేష్ ఎంపిక య్యారు. రాకేష్‌కరీంనగర్‌లోని ఎస్‌ఆర్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, శాతావాహన యూనివర్సిటీ వాలీబాల్ జట్టుకు ఎంపిక అయ్యాడు. గ్రామానికి చెందిన రాకేష్ అంతరాష్ట్ర వాలీబాల్ పోటీల్లో ఎంపికకావడం అభినందనీయమని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# తైక్వాండోలో జాతీయస్థాయికి అర్హత సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:తైక్వాండో క్రీడా పోటీలలో జాతీయస్థాయికి అర్హత సాధించి మధ్యప్రదేశ్‌లో నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనడానికి వెళుతున్న విద్యార్థిని దాస్యం శ్రీరాగ పూజితకు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్ 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి జిల్లాకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని కోరారు. తన కూతురు క్రీడా పోటీలకు ఆర్థిక సాయం అందజేసిన నరేష్‌కు తండ్రి నవీన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# వేములవాడలో దారుణ హత్య

✲ ఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ శ్రీనివాస్.

ప్రజాపక్షం/వేములవాడ:వేములవాడపట్టణంలో దారుణ హత్య ఘటన స్థలాన్ని రూరల్ సిఐ శ్రీనివాస్ ఎస్సై రమేష్ పరిశీలించారు. స్థానికులను అడిగి పలు వివరాలు సేకరించారు. నూకలమర్రి గ్రామానికి చెందిన రషీద్(35) అనే వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు కోనాయిపల్లి రహదారిలో హోండా ఆక్టివా షోరూం పక్కనే కత్తులతో విచక్షణా రహితంగా నరికి చంపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రషీద్ తలతో పాటు మొత్తం 20 చోట్ల గాయపరిచినట్లు ఉన్నాయని, హత్య చాలా పాశవికంగా జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుని మృతదేహాన్ని వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం నిమిత్తం సిద్ధం చేశారు. మృతుని భార్య సిరిన్, ఒక కుమారుడు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. దారుణ హత్య నేపథ్యంలో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అయ్యారు. తీవ్ర విషాదంలో మునిగిపోయింది. రషీద్ గంగాధరలో డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు ఈ హత్యకు పాల్పడినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారు. హత్యకు గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేసి నిందితులను త్వరగా గుర్తించి పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ దారుణ హత్య వేములవాడ పట్టణంలో తీవ్ర కలకలాన్ని రేపింది. దారుణ హత్యతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.

# విద్యార్థుల స్కాలర్‌షిప్ విడుదలకు సహకరించాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:విద్యార్థుల స్కాలర్‌షిప్ రిఎంబర్స్‌మెంట్‌లకు జిల్లావాసి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల సమస్యలు తీర్చాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాచకొండ విఘ్నేష్ అన్నారు. పెండింగ్‌లోని స్కాలర్‌షిప్ ఫీజు రిఎంబర్స్‌మెంట్ విడుదల చేయాలని బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జిల్లాకు సంబంధించిన గత మూడు సంవత్సరాలుగా బకాయి పడ్డ 180 కోట్ల ఫీజు రిఎంబర్స్‌మెంట్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన 180 కోట్ల ఫీజు రిఎంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను విడుదలపై ఎమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్ స్పందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వారికి ఆత్మహత్యలు శరణ్యమా అన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం తన మెనిఫెస్టోలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేస్తామని హామీనిచ్చిన ఇప్పటివరకు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో లిక్కర్‌కు మంత్రి ఉండొచ్చు గానీ సమాజాన్ని మార్చే విద్యా వ్యవస్థకు మాత్రం మంత్రి లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే భవిష్యత్తులోఎమ్మెల్సీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# అంబేద్కర్ యూత్ కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం/మల్లాపూర్:మల్లాపూర్ గ్రామ అంబేద్కర్ యూత్ నూతన కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేసి బుధవారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షుడిగా పూలెరి రాము, ఉపాధ్యక్షుడిగా నల్ల లక్‌పతి, ప్రధాన కార్యదర్శిగా బూరం వంశీ, రైటర్‌గా ఆకుతోట నర్సయ్యల తో పాట కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన యూత్ సభ్యులందరికి రామ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రమేష్, సోమయ్య, రాజేశ్వర్, కొంపెల్లి రాకేష్, ధర శ్రీనివాస్, నవీన్, రాజు, భూమయ్య, చంద్రయ్య, సతీష్, నర్సయ్య, యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు

ప్రజాపక్షం/రామగిరి : సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని రామగుండం3 ఏరియా లోని 132 కె.వి.సబ్ స్టేషన్ లో భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదర్ రావు, సభ్యులు బుధవారం పర్యటించారు.వారికి ముందుగా అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదరరావు మాట్లాడుతూ ఉద్యోగులు భద్రతపై ఏ మాత్రం అశ్రద్ధ వహించరాదని, విద్యుత్ ఉపకరణాలు ఉపయోగించేటప్పుడు భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని, ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని కోరారు. గత ఏడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతి (రోలింగ్ షీల్డ్) ను అందజేసి అభినందించారు. తదుపరి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు మాట్లాడుతూ ఉద్యోగులందరికి భద్రతపై అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం ఈ భద్రతా పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు నూతన ఉపకరణాల



ఉపయోగంపై ఉద్యోగులకు భద్రత పట్ల అవగాహన కల్పించాలని కోరారు.తదనంతరం పని స్థలాలలో చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు. వాటికి సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, తనిఖీ బృందం సభ్యులు వి.నరేంద్రకుమార్, పి.అప్పారావు, పి.రాజ్ కుమార్, జి.నాగసాయి సందీప్, జి.కోదండరాం, కె.మదన్ గోపాల్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, డిజియం దూప్ సింగ్, మేనేజర్ కె.వి.రామారావు, డి.ఎస్.ఇ. నరసింహస్వామి, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్‌ను కలిసిన బాదినేని



ప్రజాపక్షం/ధర్మపురి:హైడ్రా కమిషనర్ ఎవి రంగనాథ్‌ను బుధవారం మున్నూరుకాపు సంఘం జగిత్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు, బుగ్గారం తాజా మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్యతో కలిసి హైడ్రా కార్యాలయంలో రంగనాథ్‌ను కలిసిన బాదినేని రాజేందర్ ధర్మపురి శ్రీ లక్ష్మి నృసింహ స్వామి వారి ప్రసాదాన్ని కమిషనర్‌కు అందజేశారు.

# జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో విద్యార్థినికి కాంస్య పతకం

ప్రజాపక్షం/ధర్మపురి:జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొన్న జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం మగ్గిడి మోడల్ ఆదర్శ కళాశాల విద్యార్థిని భూక్య శ్రావణి కాంస్య పతకం సాధించింది. ఈ నెల 17న దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన నేషనల్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించిన శ్రావణి బ్రాంజ్ మెడల్ విజేతగా పోడియంపై నిలిచింది. పతకం సాధించిన విద్యార్థిని శ్రావణిని ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్‌ను ప్రిన్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మహేష్,అధ్యాపక బృందం అభినందించారు.

# స్థానిక ఎన్నికల్లో యువతకు అవకాశం ఇవ్వాలి

## కాంగ్రెస్ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్



ప్రజాపక్షం/వీణవంక:రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేయాలని, పోటీకి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ కోరారు. బుధవారం ఆయన వీణవంక మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పదికాలాల పాటు ప్రజాశ్రేయస్సుకు పనిచేయాలంటే గ్రామాల్లో యువతకు చాన్స్ ఇవ్వాలని కోరారు. యువ రక్తం హస్తం పార్టీలో ఉన్నంతగా మరే పార్టీలో లేదన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం పరిధిలో యువతీ యువకులకు లోకల్ బాడీ ఎన్నికల్లో అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పోటీకి అవకాశం కల్పించాలని కోరారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో స్థానికంగా బలం కలిగిన కాంగ్రెస్ పార్టీ తప్పకుండా అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వీణవంక మండల పరిధిలో కొమ్మిడి రాకేష్‌రెడ్డి నాయకత్వంలో పార్టీ శ్రేణులు బలంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కేంద్ర స్థాయిలో ఏఐసిసి అగ్రనేత లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మార్గదర్శనంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ఫుల్ ప్రయారిటీ ఇవ్వాలని అభ్యర్థించారు. గత పాలకుల మాదిరిగా పాతవారికే మళ్లీ ప్రయారిటీ ఇస్తే గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారవుతుందన్నారు. స్థానిక నాయకత్వం ఈ విషయాలన్నింటినీ నిశితంగా గమనించి యువతకు లోకల్ బాడీ ఎన్నికల్లో అధిక ప్రాధాన్యతనిచ్చి పోటీకి పెద్ద పీట వేయాలని కోరారు.

# సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల దీక్షకు తపస్ మద్దతు

ప్రజాపక్షం / ధర్మపురి :తమ న్యాయబద్ధమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ గత 10 రోజులుగా జగిత్యాల జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మద్దతు తెలిపింది. ఈ మేరకు బుధవారం తపస్ రాష్ట్ర కార్యదర్శి దీక్షా శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 20వేలకు పైగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా శ్రమకోరుస్తూ ప్రభుత్వ పాఠశాలలు నడవడంలో గురుతర భాధ్యత నిర్వహిస్తున్నారని అలాంటి వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించి గౌరవ వేతనం ఇవ్వడంలో ప్రభుత్వం జాప్యం చేయడం తగదని అన్నారు. గత ఎన్నికల ప్రచారంలో నేటి ముఖ్యమంత్రి సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తానని ఇచ్చిన హామిని శ్రీనివాస్ గుర్తు చేశారు. ముస్ముందు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఏ కార్యాచరణ చేపట్టిన తపస్ పక్షాన మద్దతుగా నిలుస్తామని తెలిపారు.

# విద్యార్థికి అభినందనల వెల్లువ

**ప్రజాపక్షం/ముత్తారం :** జిల్లా స్థాయిలో నిర్వహించిన జీవశాస్త్ర ప్రతిభ పోటీలలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న టీ. సహస్ర అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థాయిలో గెలుపొందడం పట్ల విద్యార్థిని జిల్లా విద్యాధికారి మాధవి, తోపాటు కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, జీవశాస్త్ర అధ్యాపకురాలు రాధికలు అభినందించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని జిల్లా స్థాయిలో నిర్వహించిన జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలో వివిధ మండలాల నుండి ప్రభుత్వ పాఠశాలలు, మోడల్స్ పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా కస్తూర్బా గాంధీ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి టి. సహస్ర జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించింది. 28వ తేదీన రాష్ట్రస్థాయిలో జరగబోయే ప్రతిభ పరీక్ష పోటీలకు అర్హత సాధించిన విద్యార్థి సహస్రని జిల్లా విద్యాధికారి మాధవి, పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు టి. రాధిక తోపాటు అధ్యాపకులు విద్యార్థిని అభినందించారు.

# చదరంగ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం/కొత్తపల్లి:**కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆదివారం జీనియస్ చెస్ అకాడమీ నిర్వహించిన ర్యాంకింగ్ చదరంగం పోటీలలో 8వ తరగతి నుంచి నలుగురు విధ్యార్థులు పాల్గొనగా అశ్విత్ వర్మ, వర్షిత్‌లు అద్భుతంగా ఆడి ర్యాంకింగ్ పాయింట్లతో పాటు మూడవ, నాలుగో స్థానాలు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.ఫి. ఫాతిమారెడ్డి మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులకు ర్యాంకింగ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని, చందరంగంలో ఎత్తుకుపై ఎత్తు వేసే ఆలోచన శక్తి పెంపొందుతుందని, విద్యార్థులు చదరంగంపై దృష్టి సారించాలన్నారు. అనంతరం చెస్ కోచ్ అనూప్‌ను, విద్యార్థులను అభినందించారు.

# తాటి చెట్టుపై నుంచి జారిపడడంతో తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బొమ్మ రవి తాటిచెట్టు పై నుంచి జారిపడడంతో తీవ్ర గాయాలైనట్లు తోటి గీత కార్మికులు తెలిపారు. బాధితుడి కుటుంబ స భ్యులు, తోటి గీత కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం వృత్తిలో బాగంగా బుధవారం సాయంత్రం గీత కార్మికుడు రవి తాడిచెట్టు ఎక్కుతున్న సమయంలో మోకు జారి కింద పడడంతో తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. తీవ్ర గాయాలైన రవిని హుటాహుటిన జమ్మికుంటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయం తెలిసిన వెంటనే సర్వాయి పాపన్న జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజమల్లు గౌడ్, ఇల్లందకుంట మండల అధ్యక్షుడు దేవేందర్ గౌడ్ హాస్పిటల్‌కు వెళ్లి రవిని పరామర్శించారు. తాటిచెట్లు ఎక్కుతూ ప్రమాదాల బారిన పడిన గీత కార్మికులకు రూ.7వేలకోట్లు పెండింగ్‌లోనేఉన్నాయన్నారు.ప్రభుత్వం ఇచ్చేఆర్థికసాయంఎవరికీ రావడం లేదన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన బాధితుడు బొమ్మరవికిప్రభుత్వంవెంటనే ఆర్థికసా యంఅందజేసిఆదుకోవాలని కోరా రు.

# మాధవికి అంతర్జాతీయ అవార్డులు



**ప్రజాపక్షం/కరీంనగర్:**డిస్టిక్ (వి) 107 (ఏ) గవర్నర్ జంధ్యం మాధవికి ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ అవార్డు లభించింది. మధురైలో జరిగిన వాసవి ఇంటర్నేషనల్ అంతర్జాతీయ సదస్సులో ఆమె మూడు ప్రతిష్టాత్మక అవార్డులు గెలుచుకున్నారు. 5 ఫారెన్ క్లబ్బులు ప్రారంభించినందుకు గాను వాసవి క్లబ్ చరిత్రలోనే మొదటిసారిగా సూపర్ బెస్ట్ గవర్నర్ అవార్డును అందుకున్నారు. అలాగే బ్యానర్ ప్రజెంటేషన్‌కు ప్రత్యేక అవార్డును గెలుచుకున్నారు. 31 గవర్నర్‌లలో మాధవికి ఐదవ స్థానాన్ని ప్రకటించడం విశేషం. ఆమె ఆద్వర్యంలో జిల్లాలో ఉన్న వాసవి క్లబ్బులకు 66 అవార్డులు లభించాయి. అంతర్జాతీయ అధ్యక్షులు ఆర్.రవిచంద్రన్ ఆమెకు అవార్డులు అందజేసి వాసవి క్లబ్‌ల ఆద్వర్యంలో అనేక కార్యక్రమాలతో మాధవి సమాజానికి గొప్ప సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి హెచ్ ఎస్ నాగభూషణ, అంతర్జాతీయ నూతన అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ తదితరులు మాధవిని ప్రశంసించారు. అంతర్జాతీయ సదస్సులో మూడు అవార్డులు గెలుచుకోవడం ఆనందకరంగా ఉందని గవర్నర్ జంధ్యం మాధవి అన్నారు. అందరి సహకారంతోనే ఈ అవార్డులు లభించాయని ఆమె తెలిపారు. కార్యక్రమాల్లో సహకరించిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# పొట్ల మల్లయ్య చేసిన సేవలు మరువరానివి

## మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**ప్రజాపక్షం /రామగిరి:** మాజీ సింగల్ విండో డైరెక్టర్ పొట్ల మల్లయ్య బి ఆర్ ఎస్ పార్టీకి చేసిన సేవలు మరువరానివని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. బుధవారం కమాన్ పూర్ మండలం నాగారం గ్రామంలో మాజీ సింగల్ విండో డైరెక్టర్ పొట్ల మల్లయ్య విగ్రహాన్ని పుట్ట మధు ఆవిష్కరించారు. మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు పలికి గెలుపులో కీలక పాత్రలు వహించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కమాన్ పూర్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, టిఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు బొమ్మ గాని అనిల్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్ మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, అలాగే పెండ్లి నారాయణ,రాచకొండ రవి, నీలం శ్రీనివాస్ చిందం తిరుపతి, కొయ్యడ కుమార్ తోపాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు



**ప్రజాపక్షం/చొప్పదండి:**యువత్త మత్తు పదార్థాలకు బానిస కావద్దని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ ఎస్సై విజయ భాస్కర్ అన్నారు. మంగళవారం చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. నేటి యువత చెడు మార్గాలను విడిచి పెడితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. మత్తు పదార్థాలను సేవించడం వల్ల అనారోగ్యం పాలవుతారన్నారు. విధ్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. అమ్మినా, సేవించినా చట్టపరమైన చర్యలుంటాయని తెలిపారు. మత్తు పధార్థాల వల్ల విధ్యార్థుల భవిష్యత్తు అంధకారమం అవుతుందని, జీవితంలో నిష్ప్రయోజకులుగా మిగిలిపోతారని విధ్యార్థులకు వివరించి వారి భవిష్యత్తు కాపాడుకోవాలని సూచించారు. కలెక్టర్ సూచన మేరకు పాఠశాలలో కాన్షియస్నెస్ క్లబ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఎక్సైజ్ సిబ్బంది ,రమాదేవి పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్:**జాతీయ పెన్షనర్ల దినోత్సవ వేడుకలు కరీంనగర్ జిల్లాలోని రెవెన్యూ గార్డెన్‌లో టిపిసిఎ ఆద్వర్యంలో పెండ్యాల కేశవరెడ్డి, ఇలదాసరి లింగయ్య ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు గాజుల నర్సయ్య, ఆర్‌డిఒమహేష్ కుమార్, ట్రెజరీ డిడి నాగరాజు, ఎంప్లాయిస్ జెఎసి చైర్మన్, టిఎన్‌జిఒల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మ ణ్‌రావు, నాలుగో తరగతి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోట రామస్వామిలు పాల్గొన్నారు. సమావేశంలో ప్రతి డిపార్ట్‌మెంట్ నుంచి ఇద్దరు చొప్పున సీనియర్ సిటిజన్లు 50 మందికి ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఎంప్లాయిస్‌జెఎసిచైర్మన్, టిఎన్‌జిఒల జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి పెన్షనర్స్ డే వేడుకలకు టిఎన్‌జిఒసంఘం తరపున రూ.40 వేల చెక్కును పెన్షనర్ల సంఘం కార్యవర్గానికి అందజేశారు. అదే విధంగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘంటిఎన్‌జిఒను స్ఫూర్తిగా తీసుకుని రూ.10 వేల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగాటిఎన్‌జిఒల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎం.ఎ హమీద్,టిఎన్‌జిఒస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు సుద్దాల రాజయ్య గౌడ్‌లు హాజరయ్యారు. పెండ్యాల కేశవరెడ్డి, ఇలదాసరి లింగయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దారం శ్రీనివాస్‌రెడ్డి, సంగెం లక్ష్మ ణ్‌రావు, కృష్ణమూర్తి మక్షుద్, హైమద్, రాజారాం, సంయుక్తకార్యదర్శులుఎల్లయ్య,పద్మారావు, ఎస్.రాజయ్య, కార్యవర్గ సభ్యులు , పెన్షనర్లు పాల్గొన్నారు.

# రాజ్‌భవన్ ముట్టడిలో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు

**ప్రజాపక్షం/బాన్సువాడ :**ప్రధాని నరేంద్రమోడీ దేశ సంపదను ఆదానికి దోచిపెడుతున్నారని, అదాని అమెరికాలో లంచాలు ఇ చ్చారని దర్యాప్తు సంస్థలు చెప్పినప్పటికి అతనిపై చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభు త్వం వెనుకంజ వేయడంలో ఆంతర్యం ఏమిటని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మ న్ కాసుల బాలరాజు అన్నారు. బుధవారం హైదరాబాదులోని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవ ంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమా ర్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డు నుండి రాజ్‌భవన్ వరకు నిర్వహించిన ర్యాలీలోకాసుల బాలరాజు పాల్గొన్నారు. కార్యక్రమ ంలో జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రా వు, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఎఐసిసి నేషనల్ కోఆర్డినేటర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :**ఎఐసిసి నేషనల్ కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాలిక్ ఉర్ రహ్మాన్ ను పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ సీనియర్ మైనార్టీ నాయకులు, ఏడవ నిజాం ముని మనవడు మహమ్మద్ మీర్జా మోహిద్ బేగ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వక కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం మమ్మద్ ఖాలిక్ ఉర్ రహ్మాన్ మరియు మహమ్మద్ మీర్జా మోహిద్ బేగ్ లు తెలంగాణలోని మైనార్టీలో స్థితిగతులపై చర్చించారు. మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారని మహమ్మద్ మీర్జా మోహిద్ బేగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మమ్మద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా ప్రతీ ఇంటికీ ఇంటర్నెట్ అందించడమే లక్ష్యం



**ప్రజాపక్షం/ముత్తారం :** శరవేగంగా ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సేవలు అందించడమే లక్ష్యంగా టీ ఫైబర్ సేవలకు సంబంధించిన కేబుల్ పనులను శరవేగంగా నిర్వహిస్తున్నారు. పెద్దపెల్లి జి ల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో ప నులు చురుగ్గా జరుగుతున్నాయి. ఈనెల ఎనిమిదవ తేదీన మం త్రి శ్రీధర్ బాబు టి ఫైబర్ సేవలను హైదరాబాదులో ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే గ్రామంలోని ప్రతి ఇంటింటికి ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి తెచ్చే విధంగా గ్రామంలో పనులు కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పర్యవేక్షణలో పనులు శరవేగంగా ఏ టి ఫైబర్, పయనీర్ కంపెనీ అధికారి వెంకట్ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు. అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని ప్రతి ఇంటింటికి త్వరలోనే ఇంటర్నెట్ టీ ఫైబర్ సేవలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పనులు శరవేగంగా కేబుల్ పనులు సాగుతున్నాయి.

# మల్లాపూర్ ఎస్ఐకి సన్మానం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :**ఇటీవలే మల్లాపూర్ నూతన ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు చేపట్టిన కొసన రాజును కాంగ్రెస్ నాయకులు బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జనరల్ సెక్రటరీ బోయిని హనుమండ్లు, మాజీ మండల అధ్యక్షుడు గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప పడిపూజ మహోత్సవం



**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని కొత్తదామరాజుపల్లి గ్రామంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మహా సాముహిక పడిపూజ మహోత్సవాన్ని బుధవారం అత్యంత వైభవంగా జరిపించారు. రంగురంగు పూలతో మండపాన్ని అలంకరించి సొడాల వినోద్ గురు స్వామి కరములచే స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొన్న అయ్యప్ప దీక్షపరులకు, భక్తులకు మహాఅన్నదానం కార్యక్రమాన్ని జరిపించారు.

# అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం

* ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి

**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ఆశాలకు ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లో ఫిక్స్‌డ్ వేతనం 18వేలు నిర్ణయం చేయాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియూ రాష్ట్ర అధ్యక్షురాలు పి. జయలక్ష్మి డిమాండ్ చేశారు. బుధవారం ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు జాత రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకుని సిరిసిల్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి గాంధీ చౌక్ మీదుగా పద్మశాలీ కళ్యాణ భవనం వరకు తరలివెళ్లి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బదవేని మంజుల అధ్యక్షన నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆశా వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ డిసెంబర్ 15 నుండి 31 వరకు బస్సు జాత కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశా వర్కర్ పనిచేస్తున్నారని, ప్రభుత్వం ఆశాలకు చెల్లించేది పనిని బట్టి పారితోషికం మాత్రమేనని ప్రతి రోజు ఉదయం నుండి రాత్రి వరకు పనిలో ఉండాలని లేకపోతే పారితోషకాలు తగ్గించి రాస్తామని ఆశాలను అధికారులు బెదిరిస్తున్నారని అన్నారు. ప్రతిదానిలో టార్గెట్స్ పెట్టి ఆశాలను ప్రభుత్వం టార్చర్ చేస్తుందని మండిపడ్డారు. కరోనాసమయంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్క చేయకుండా ప్రాణాలకు తెగించి పనిచేసినా ఆశా వర్కర్ల సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశా వర్కర్లను గ్లోబల్ హెల్త్ లీడర్లుగా ప్రకటించిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల శ్రమను గుర్తించడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆశా వర్కర్ల పనిని గుర్తించి పెరిగిన ధరలకు అనుగుణంగా 18వేలు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు నీలాదేవి, కోశాధికారి గంగామణి, ఉపాధ్యక్షులు ఆర్.సాధన, సహాయ కార్యదర్శి సునీత పద్మ, రాష్ట్ర నాయకురాలు బాలమణి, సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కోడం రమణ, జిల్లా ఉపాధ్యక్షులు మూషం రమేష్, సూరం పద్మ, ఎలిగేటి రాజశేఖర్, గురజాల శ్రీధర్, భారతి జయశీల, భిక్షపతి, లక్ష్మణ్, సంపత్, పోచమల్లు, జిల్లాలోని ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ సంచులు విక్రయిస్తే చర్యలు

**ప్రజాపక్షం / ధర్మపురి :** పర్యావరణ కాలుష్యానికి కారణమయ్యే ప్లాస్టిక్ వాడకాన్ని రూపుమాపాలని, దుకాణాలలో ప్లాస్టిక్ సంచులు వాడినా విక్రయించినా చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా ధర్మపురి పురపాలక కమిషనర్ కందుకూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ధర్మపురి పట్టణంలోని పలు దుకాణాలలో ఆయన సిబ్బందితో తనిఖీ జరిపారు. వ్యాపారులు ప్లాస్టిక్ సంచులు వినియోగించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ సంచులు వాడుతున్న దుకాణదారులకు జరిమానా విధించారు. సానిటరీ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. గంగాధర్, ఎఇ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రతా చర్యలు పాటించకపోవడంతోనే ప్రమాదాలు

డిఇ టెక్నికల్ రమేష్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** విద్యుత్ ప్రమాదాల పట్ల పాటించాల్సిన జాగ్రత్తలు తెలియచేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు తమ శాఖ అధికారులు ఉద్యోగులతో పొలం బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డీఈ టెక్నికల్ రమేష్ తెలిపారు. ఈ మేరకు బుధవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని మంగల్పహాడ్ రోడ్డులో రైతులతో కలిసి వారికి పలు సూచనలు చేశారు. విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తుందని, భద్రత చర్యల్లో నిర్లక్ష్యం, అవగాహన లోపంతోనే ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గృహాల్లో నాణ్యమైన వైరింగ్ లేకపోవడం, నాసిరకమైన పరికరాలు వాడటం, రైతులు వ్యవసాయ మోటార్ల స్టార్టర్ల వద్ద భద్రతా ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపోవడం వంటి కారణాలతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. వీటి నివారణకు చేపట్టిన రైతు పొలం బాట కార్యక్రమం సత్ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు. వేలాడుతున్న విద్యుత్ తీగలు, ఒరిగిపోయిన స్తంబాలను మారుస్తున్నామని, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తున్నామని వివరించారు. ట్రాన్స్ ఫార్మర్లపై టోల్ ఫ్రీ నంబర్ 1912 రాయిస్తున్నామని, రైతులకు ఏమైనా సమస్యలుంటే తమకు తెలియచేయాలని సూచించారు. రైతులు తమ బోర్ మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ సమస్యలు రావని అన్నారు. విద్యుత్ సమస్యలు రైతులు తామే పరిష్కరించకోకుండా తమ సిబ్బందికి తెలియచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఏడిఇ ప్రభాకర్, ఎఇ కిషోర్ రెడ్డి, సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ శంకర్ నాయక్, లైన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, భాషా, లై న్‌మెన్లు పవన్, సాయిబాబా, రైతులుపాల్గొన్నారు

## ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్‌పై విమర్శలు మానుకోవాలి

* కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా



**ప్రజాపక్షం / కోనరావుపేట :** ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌పై ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అర్థం లేని విమర్శలను మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. రాజన్న సిరిసిల్లజిల్లా కోనరావుపేట మండల కేంద్రంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీ నర్సింహారావు ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ వేములవాడ శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఉద్దేశించి వేములవాడలో అభివృద్ధి ఎక్కడ కనబడతలేదని, కేవలం ఫోటోలకు మాత్రమే ఫోజులు ఇస్తున్నాడని చెప్పి అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని సాధారణ దిగువ మధ్య తరగతి కుటుంబాలకు కూడా ఎల్‌వోసిల ద్వారా సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల ద్వారా నిత్యం అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లలాగ ప్రతి నిత్యం అందుబాటులో ఉండే మా నాయకుడిని విమర్శిస్తే ఊరుకునేది లేదని,శని ఆదివారాలలో వీకేండ్ టూర్‌లాగావేములవాడకు వచ్చే నీవు మా నాయకులపై ఈవిధంగా మాట్లాడడం సరైంది కాదని వేములవాడ నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న రోజుల్లో తిరిగి నిన్ను ఇంటికి పంపించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, పెంతల శ్రీనివాస్, బోర్ర రవీందర్, దేవరాజు, యాస భాస్కర్, అశోక్, బోయిని లింబయ్య, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల విజేత బాలికల జట్టు




**ప్రజాపక్షం/ధర్మపురి :** స్వామి వివేకానంద మినీ స్టేడియం జగిత్యాలలో నిర్వహించిన సియంకప్ 2024 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలో ధర్మపురి మండల బాలికల జట్టు విజేతగా నిలిచింది. బాలికల విభాగంలో 20 జట్లు పోటీపడగా ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ధర్మపురి బాలికలు టోర్నీ విజేతగా నిలిచారు. కబడ్డీ విజేతలుగా నిలిచిన విద్యార్థినిలను మండల విద్యాధికారిణి ఎస్. సీతాలక్ష్మి అభినందించారు.

## 'కథల తోట'పుస్తకంలో విద్యార్థుల కథలు ఉండడం గర్వకారణం

* పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రవీందర్

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లప్రతినిధి:** కథల తోట పుస్తకంలో కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల సిరిసిల్ల విద్యార్థులు జలంధర్, సహస్రిక, సందీప్, ప్రసన్నలు రాసిన కథలకు చోటు లభించడం పాఠశాలకు గర్వకారణమని ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు దాసరి రవీందర్ అన్నారు. బుధవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఇటీవల రంగినేని ట్రస్ట్‌లో కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డు గ్రహీత పత్తిపాక మోహన్ ప్రముఖ కవులు గరిపెల్లి అశోక్, జూకంటి జగన్నాథం, మద్దికుంట లక్ష్మణ్, పెద్దింటి అశోక్ కుమార్‌ల చేతుల మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరించారని అన్నారు. బడిలో మారసం, తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో కార్యశాల నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపయోగపడిందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటున్నారని అన్నారు. గతంలో విద్యార్థుల రచనలతో సిరిసిల్ల సిరిమల్లెలు పుస్తకం కూడా వచ్చిందని, మరో పుస్తకం రావడానికి సిద్ధంగా ఉందని అన్నారు. విద్యార్థుల రచనల వెనుక తెలుగు భాష ఉపాధ్యాయులు సమ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, రాములు కృషి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోకాల శంకర్ గౌడ్, శ్రీహరి, నసీరుద్దీన్ పాల్గొన్నారు

## సిపిఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**ప్రజాపక్షం/వేములవాడటౌన్ :** వేములవాడ నియోజకవర్గంలో సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ ఇంచార్జీ కడారి రాములు ఆధ్వర్యంలో వేములవాడలో చేపట్టారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ 100 సంవత్సరాల సిపిఐ పార్టీ పోరాటాలు ఎనలేనివని, ఈ ప్రాంతంలో కూడా సిపిఐ ఎమ్మెల్యేగా చెన్నమనేని రాజేశ్వర్ రావు పని చేశారని, పేదలకు భూములు పంచడంలో ఇండ్ల నిర్మాణంలో, హక్కుల సాధన కోసం ఎన్నో పోరాటాల్లో సిపిఐ పార్టీ ప్రజా భాగస్వామ్యం కలిగి ఉందని, గతంలో ఈ ప్రాంతంలో దళితులకు మైనార్టీలకు భూములు ఇచ్చారని, గత బిఆర్ఎస్ పార్టీ వాటిని అర్హుల నుండి కాజేసిందని, వెంటనే కాంగ్రెస్ పార్టీ విచారణ చేసి హక్కుదారులకుభూమిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల పోశెట్టి, పట్టణ కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య, వేములవాడ రూరల్ మండల కార్యదర్శి ఎల్ల దేవరాజు, కోరెపు శ్రీను, కుమ్మరి ప్రశాంత్, తదితర సిపిఐ నాయకులు సభ్యత్వ కార్యక్రమంలోపాల్గొన్నారు.

## చల్లంగా సూడు... మల్లన్న స్వామి

- జనసంద్రంగా మారిన దొంగ మల్లన్న స్వామి ఆలయం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** కోరిన కోరికలు తీర్చే శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న స్వామి) మహా జాతర భక్తులతో కిటకిటలాడింది. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా బుధవారం భక్తులు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి కోరిన కోర్కెలు తీర్చే మల్లన్న స్వామి మమ్ముల్ని సల్లంగా సూడు స్వామి అంటూ వేడుకున్నారు. ఉదయం స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేసిన అర్చకులు టి రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కొత్త బియ్యం, బెల్లం తో వండిన బోనాలను నెత్తిన ఎత్తుకొని ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి తమ ఇష్ట దైవానికి భక్తులు నైవేద్యం సమర్పించి ఆలయ ప్రాంగణంలో పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం క్యూ లైన్ లో వెళ్లి గర్భగుడిలోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి పిల్ల పాపల్ని అందర్నీ చల్లంగా చూడాలని దొంగ మల్లన్న స్వామిని వేడుకున్నారు. బుధవారం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో జాతరలో వెల్గటూర్ గ్రామానికి చెందిన శ్రేయాన్ష్ అనే బాలుడు తప్పిపోయాడు. పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్ఐ చిర్ర సతీష్ ఆధ్వర్యంలో బాలుడి యొక్క ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. టికెట్ల ద్వారా 57,630 రూ. వచ్చినట్లు ఆలయ ఇఒ విక్రమ్ గౌడ్, ఫౌండర్ ట్రస్ట్ కొండూరి శాంతయ్య తెలిపారు. భక్తులకు జాతరలో వైద్య సౌకర్యం,త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేశారు. దర్శన సమయములో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎస్ఐ చిర్ర సతీష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి

'దక్కన్ సర్కార్' పోస్టర్‌ను ఆవిష్కరించిన లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు. బుధవారం కళా ఆర్ట్స్ బ్యానర్‌లో కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం వహించిన జిల్లాకు చెందిన కళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెర కెక్కుతున్న చిత్రం దక్కన్ సర్కార్ పోస్టర్‌ను లోక్‌సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా సోమాజీగూడలోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జయప్రకాష్ నారాయణ సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని, ఎన్ని కోట్లు పెట్టి తీసామనేది, ముఖ్యం కాదన్నారు. హీరోలుంటేనే సినిమా కాదు, సినిమా అనేది ఎప్పుడు సామాజిక కోణాన్ని ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ సినిమా టీజర్ చూస్తుంటే నాకు అలాగే అనిపిస్తుందన్నారు. ఈ సినిమాను నిర్మించిన కళ శ్రీనివాస్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎన్నో కోట్లు పెట్టి సినిమాలు తీయటం కాదని, కోట్లు లేకున్నా కంటెంట్ ఉంటే అది ప్రజలకు కనెక్ట్ అవుతుందని ఇందుకు దక్కన్ సర్కార్ సినిమాని చెప్పవచ్చన్నారు. ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు కళా శ్రీనివాస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు మల్లిక్ ఎంవికె కళా శ్రీనివాస్ చిత్ర హీరో చాణక్య సామాజికవేత్త రంగనాయకుల సంతోష్ బాబు పాల్గొన్నారు.

## బోర్ మంజూరిపై బండికి కృతజ్ఞులం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండల కేంద్రంలో గల శ్రీవేణుగోపాల స్వామిదేవస్థానం కోసం బోర్‌మోటర్ వేయించిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్‌కు ఆలయ కమిటి కృతజ్ఞతలు తెలిపింది.బుధవారం వ్యవసాయ క్షేత్రంలో గల స్థలంలో మూడువందల ఫీట్ల లోతు బోర్‌మోటర్ వేయించడం వలన ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.బీజేపి మండల కార్యకర్తలకు కృతజ్ఞతలు వేణుగోపాల స్వామి కమిటి జితెందర్,వెంకటేష్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

# విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి పెంచుకోవాలి..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** జిల్లా కేంద్రంలో తెలంగాణ బయో సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో అన్ శృత రెసొనెన్స్ ఐఐటి నీట్ అకాడమీ,మంజులాపూర్ నిర్మల్ వారి సహకారంతో తేదీ 18 డిసెంబర్ రోజున జిల్లాలోని వివిధ మండలాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రభుత్వ ,కెజిబివి పాఠశాలల,ఉర్దూ మీడియం కు చెందిన విద్యార్థులకు జిల్లా స్థాయి బయో సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరీక్షల సహాయ కమీషనర్ సిద్ధపద్మ,రెసొనెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ లావణ్య తో కలిసి పాల్గొన్నారు.హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్‌లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని,విజ్ఞాన శాస్త్రం పట్ల అభిరుచి పెంచుకోవడం వలన చక్కని భవిష్యత్ నిర్మించుకోవచ్చని తెలిపారు.జిల్లా స్థాయిలో తెలుగు,ఇంగ్లీష్,ఉర్దూ మాధ్యమాలలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు బహుమతులు జిల్లా బయాలజీ ఫోరం తరుపున బహుమతులు,ప్రశంస పత్రాలను బహుకరించారు.తెలుగు మీడియం నుండి ప్రథమ,ద్వితీయ స్థానాలు పొందిన ఎం.సంపద,జెడ్పిఎస్ఎస్ సిద్దులకుంట,పి.వైభవ,జెడ్పిఎస్ఎస్ బోరిగావ్,ఇంగ్లీష్ మీడియం నుండి ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన ఎం.నందిని జెడ్పిఎస్ఎస్ మస్కాపూర్,ఎం.జీవన జ్యోతి,జెడ్పిఎస్ఎస్ లింగాపూర్ డి.రిశ్వంత్,జెడ్పిఎస్ఎస్ కోరిటికల్,ఉర్దూ మీడియంలో ప్రథమ ద్వితీయ స్థానాలు పొందిన ఆశన తస్కిన్ జెడ్పిఎస్ఎస్ ముధోల్ ఇర్షాద్ ఖాన్ జీహెచ్ బైంసా విద్యార్థులను అభినందిస్తూ,ఈ నెల 28న జరిగే రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సమన్వయకర్తలు రాజేశ్వర్,నర్సయ్య,సలోమీ కరుణ,ప్రవీణ్,లింబాద్రి,జిల్లా సైన్స్ అధికారి వినోద్,నిర్మల్ జిల్లా బయో సైన్స్ ఫోరం తరుపున అధ్యక్షుడు సతైన్నా,కార్యదర్శి సుష్మారాణి,అధ్యక్షులు మోహన్ రావు,గంగా సురేష్,సుదర్శన్,మండల ఇంచార్జీలు,జీవ శాస్త్ర ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి మండలం బామ్లానాయక్‌తండాలో శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మించి ఏడాది కావస్తున్నది. ఈ సందర్భంగా దేవాలయం మొదటి వార్షికోత్సవాన్ని ఈనెల 20న నిర్వహిస్తున్నట్లు గ్రామ మాజీ సర్పంచి బదావత్ రాజు నాయక్ తెలిపారు. అంజనేయస్వామికి మకర తోరణం, శ్రీసీతారాములకు పల్లకిని ఆరోజే సమకూర్చుతూ, పూజలు నిర్వహించి, అన్నప్రసాద వితరణ చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## అగ్ని బాధిత కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం నగరపాలక సంస్థ 2వ డివిజన్‌లో విజయ లక్ష్మి అనే మహిళ గుడిసె అగ్ని ప్రమాదంలో ఇటీవల పూర్తిగా కాలిపోయింది. విహెచ్ఆర్ ఫౌండేషన్ స్థాపకులు వ్యాళ్ల హరీష్‌రెడ్డి స్పందించారు. విజయలక్ష్మి కుటుంబానికి రూ.10 వేల విలువ గల బియ్యం, నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, దుప్పట్లు, ఫ్యాన్లు సమకూర్చారు. వీటిని స్థానిక కార్పొరేటర్ రమణారెడ్డి ఆ కుటుంబానికి బుధవారం అందజేశారు. స్పందించి బాధితులకు సాయాన్ని అందించిన హరీష్‌రెడ్డికి బాధిత మహిళ, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ఆటల పోటీలు

**ప్రజాపక్షం/గోదావరిఖని:** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బుధవారం రామగుండం ఏరియా1 లేడీస్ క్లబ్ సభ్యులకు ఇల్లందు క్లబ్‌లో ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలక లక్ష్మి శ్రీనివాస్, సేవా సెక్రటరీ శిరీష, సేవా జాయింట్ సెక్రటరీ బీనాసింగ్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ రమేష్, సేవా సమితి కోఆర్డినేటర్ మేడి తిరుపతి, లేడీస్ క్లబ్ సభ్యులు కవిత, పాల్గొన్నారు.

## విశ్వకర్మ మహాసభ జిల్లా అధ్యక్షులుగా శివకుమార్ నియామకం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ జిల్లా విశ్వకర్మ మహాసభ అధ్యక్షులుగా వన్నెపన్ని శివకుమార్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కౌలే జగన్నాథచారి ఉత్తర్వులు జారీచేశారు.హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తనను నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర బాద్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.జిల్లాలోని విశ్వకర్మ లందరిని ఏకతాటిపై తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు.విశ్వకర్మ లు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధికి పాటుపడుతానని,జిల్లాలోని అన్ని గ్రామాల్లో తిరిగి ఆయా వృత్తిలో పనిచేస్తున్న కుల సోదరులను ఐక్యత చేస్తానని అన్నారు.ఈ సమావేశంలో విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,అవాంచి మురళి,నాయకులు సతీష్ చారి,శ్రీనివాస్ చారి,భాస్కర్ చారి తదితరులు హాజరయ్యారు.

## సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఆదుకోవాలి..



**ప్రజాపక్షం/నేరడిగొండ:** సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి సమ్మెలతో మూతపడుతున్న పాఠశాలలు తక్షణమే తెరిచి విద్యార్థుల విద్యకు జరుగుతున్న నష్టాన్ని ఆలోచించి.అధికారులు సమస్యలు పరిష్కరించాలి.జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు మూతపడటం విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోందని బుధవారం విలేకరుల సమావేశంలో గిరిజన లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాధవ్ అన్నారు.(ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ స్కూల్స్) ఏహెచ్ఎస్ ప్రాథమిక పాఠశాలలతో పాటు పలు విద్యా సంస్థలలో సీఆర్‌టీ ఉపాధ్యాయుల సమ్మె కారణంగా మూతపడటాన్ని ప్రభుత్వం గమనించి పెద్ద హృదయంతో సమస్యను పరిష్కరించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 720 పాఠశాలలు మూతపడి విద్యార్థుల చదువుకు తీవ్ర ఆటంకం ఏర్పడింది.ఈ పరిస్థితి పట్ల సంబంధిత అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో ఆయనతో పాటు లైవ్ మండల అధ్యక్షుడు రాథొడ్ సందీప్,జిల్లా ఇంచార్జి రాథోడ్ ఫాందు,లైవ్ ఆడే వసంత్ బోథ్ ఇంచార్జి తదితరులు పాల్గొన్నారు.

## తొంభై రోజు ప్రణాళిక తనిఖీ చేసిన జిల్లా మాధ్యమిక విద్యాధికారి



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్:** ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యత ప్రమాణాలను పెంచేందుకు,వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి అధ్యాపకుడి చేత తొంభై రోజుల ప్రణాళిక తయారు చేయించడం జరిగింది.వాటి అమలు పర్యవేక్షణలో భాగంగా బుధవారం రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరశురామ్ నాయక్ తనికీ చేశారు.అందులో భాగంగా ప్రతి తరగతిలో విద్యార్థులతో ముఖాముఖీ నిర్వహించి తొంబై రోజుల ప్రణాళిక ప్రకారం బుధవారం రోజు కార్యాచరణను తనిఖీ చేయడం జరిగిందని,అంతేకాకుండా ప్రతి విద్యార్థి కళాశాలకు క్రమం తప్పకుండా ప్రతి విద్యార్థి కళాశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని వార్షిక పరీక్షల టైం ‍ ధం కూడా రావడం జరిగింది కాబట్టి విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు.అనంతరం టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తో సమావేశాన్ని ఏర్పాటు చేసి కమిషనర్ అడిగిన వివరాలను ఆన్లైన్ ఆఫ్లైన్లో పొందుపరచడం జరిగింది.మీరు తయారు చేసిన తొంభై రోజుల ప్రణాళిక ప్రకారమే తరగతుల నిర్వహణ జరగాలని,బోర్డు నుంచి కూడా అధికారులు వచ్చే అవకాశం ఉంది.కాబట్టి అప్రమత్తంగా ఉండి అన్ని విషయాలలో పరిపూర్ణత సమాచారం మీ వద్ద ఉండాలని తెలియజేశారు.ప్రతిరోజు ఆన్లైన్ టీచింగ్ డైరీ ని పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల పి.సుదర్శన్ ఏజీఎంసీ ఆనందం అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్మోగిన అయ్యప్ప స్మరణం..



**ప్రజాపక్షం/మామడ:** మామడ మండలంలోని కొరటికల్ గ్రామంలో సాయిబాబా మందిరంలో వేదపండితుల అధ్వర్యంలో సంజీవ్ శక్ల కరచారణమూల తో కన్య స్వామి ప్రశాంత్ రెడ్డి, అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి రాజారెడ్డి నవీన్ గురు స్వాములు. అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాలుగోన్నారు.

## విద్యుత్ వృథాను అరికట్టాలి



**ప్రజాపక్షం/సోన్:** విద్యుత్ వినియెగదారుల ఫోరం సిజిఆర్ఎఫ్ ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ ఎరుకల నారాయణ బుధవారం సోన్ ఐబీ ఏఈ సెక్షన్ కార్యాలయం నందు వినియొగదారులకు పలు సూచనలు అందించారు.వారు మాట్లాడుతూ వ్యవసాయ రైతులుకు ఏదైన సమస్యలు ఉన్నట్లయితే సబ్ డివిజనల్ పరిధిలోనే పరిష్కరించుకోవాలని,ప్రతి వారం నిర్వహిస్తున్న ప్రజావాణి ద్వారా కూడా సమస్యలు పరిష్కరించుకోవచ్చు అన్నారు.సమస్యల పరిష్కారంలో మా సిబ్బంది ఎల్లపుడు మీకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.వినియోగదారులు విద్యుత్ వృధాను అరికట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.నాగరాజు,ఏ.అనిల్ కుబార్,విద్యుత్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి సర్వేను పరిశీలించిన ఎంపీడీవో చంద్రశేఖర్



**ప్రజాపక్షం/తలమగుడు:** ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కోసం కొనసాగుతుంది.అందులో భాగంగా బుధవారం మండలంలోని సుంకిడి,ఖోడద్ గ్రామాలలో నిర్వహిస్తున్నా ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను ఎంపీడీఓ చంద్రశేఖర్ పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ..లబ్ధిదారులు ఎవ్వరు నష్టపోకుండా ప్రతి ఇంటికి వెళ్లి అధికారులు సర్వే చెప్పట్టడం జరుగుతుంది అని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు సచిన్,సిబ్బంది.పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు సహకరించండి...



**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తేజాపూర్ గ్రామస్తులు పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని బుధవారం కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్,ని బోథ్ యువజన అధ్యక్షుడు బద్దం పోతారెడ్డిని ,రెడ్డి సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సమస్యల పరిష్కారానికి దోహతపడాలని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లవేళల మీ అభివృద్ధికై తోడుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.